విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 8, డిసెంబర్ 2025

సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలి

పీఏబీఆర్ కుడికాల్వ గండి మరమ్మతులు చేపట్టాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : సాగునీటి ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం మల్లికార్జున మాట్లాడుతూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాకు సాగునీరు తాగునీరు అందించే పిఎబిఆర్, ఎంపీఆర్ గేట్లు మొరాయించడం, ఇప్పుడు ఉరవకొండ రాప్తాడు సింగనమల ధర్మవరం నియోజకవర్గాలలో ఉన్న 49 చెరువులకు సాగునీరు అందించే పీఏబీఆర్ కుడి కాలువకు గండి పడి వేల క్యూసెక్కుల నీకు వృథా కావడం వల్ల రైతాంగం నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైందని విమర్శించారు. స్వయాన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉన్న నియోజక వర్గంలోనే సాగునీటి ప్రాజెక్టుల దుస్థితి ఇలా ఉంటే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థమవుతుం దన్నారు. రైతంగం పట్ల ఉన్న శ్రద్ధ చాలా శోచనీయమని ధ్వజమెత్తారు. గత నెలలో ఈ కాలువకు నీరు వదలాల్సి ఉంది. పీఏబీఆర్ గేట్లు స్ట్రక్ అవడం వల్ల విడుదల చేయలేదని, దీంతో కాలువలో పూడిక పనులు చేయకపోవడంతో కంపచెట్లు ఏపుగా పెరిగిపోయాయి అన్నారు. గతంలో కూడా అనేకసార్లు ఈ కాలువ గండ్లు పడిన అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యా రని తద్వారా జిల్లా ప్రజలకు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధఇట్టే అర్థమవుతుందన్నారు. కుడికాలుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండు చేశారు.

గండిపడిన ప్రదేశం పరిశీలన

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం జల్లిపల్లి గ్రామ సమీపంలో పీఏబీఆర్ కుడి కాలువకు ఆదివారం అర్ధరాత్రి అకస్మాత్తుగా గండిపడి కాలువ తెగిపోవడంతో. సిపిఐ నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర రైతు సంఘము మండల కార్యదర్శి రమణ మాట్లాడుతూ కాలువ తెగిపోవడంతో పరిసర ప్రాంతాల్లో 30 ఎకరాల్లో వరి, వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతినడంతో పాటు వ్యవసాయ మోటార్లు, పైపులు కూడా నీటి పాలయ్యాయి అన్నారు. గతంలో కూడా కాలువకు గండిపడి పంటలు దెబ్బతిన్నాయని, కనీసం కాలువలో కంపెశెట్లు పెరిగినా వాటిని తొలగించకుండా నీటిని వదలడంతో గండిపడిందన్నారు. పూర్తి మరమ్మత్తులు చేపట్టి మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం శాఖ కార్యదర్శి భీమన్న. సిపిఐ నాయకులు ఖాసీం పీర. రామాంజనేయులు. గంగాధర్ అంతరగంగ. ఆంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

గండి పూడ్చివేతకు తక్షణ చర్యలు చేపట్టాలి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం జల్లిపల్లి గ్రామ సమీపంలో పీఏబీఆర్ కుడికాలువకు 4.20 కిలోమీటర్ వద్ద గండి ఏర్పడిందని పడిన గండిని పూడ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం కలెక్టర్ ఆనంద్‌ను ఆదేశించారు. గండిని పూడ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.. గండిపడిన ప్రాంతం వద్ద శాండ్ బ్యాగులు ఏర్పాటు చేయాలని.. నీరు వృథాగా పోకుండా చూడాలని తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు నీరు వృథా కాకుండా ఉండేందుకు కిలోమీటర్ 0.40 వద్ద ఉన్న ఎస్కేప్ రెగ్యులేటర్ ద్వారా నీటిని పెన్నా నదికి మళ్లించడంతో, పీఏబీఆర్ డ్యామ్‌కు నీరు చేరేలా చర్యలు చేపట్టారు.

యుద్ధ ప్రాతిపదికన మరుమత్తులు చేపట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పీఏబీఆర్ డ్యాం నుంచి ఏర్పాటైన ధర్మవరం కుడి కాలువకు పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి కోరారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీఏబీఆర్ డ్యాం కుడి కాలువ కింద 49 చెరువులు ఉన్నాయి. ఆ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరాలంటే కాలువకు పడిన గండ్లు పూడ్చివేయడమే కాకుండా ఎక్కడ గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆదివారం వేకువ జామున కూడేరు మండలం జల్లిపల్లి వద్ద కుడి కాలువకు గండి పడడం వల్ల పెద్ద ఎత్తున నీరంతా పొలాల్లోకి ప్రవహించిందన్నారు. వరి వేరుశనగ, చీని పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో గండికి మరమ్మత్తు చేపట్టాలన్నారు. అలాగే అధికారులు కుడి కాలువను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాన్నారు.

తుంగభద్ర ఎగువ కాలువకు గండి

ఉంతకల్లు వద్ద కుడిగట్టు చెదిరిపోయి వాగులోకి

యుద్ధప్రాతిపదికన గండి పూడ్చివేత

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్ హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలోని ఉంతకల్లు వద్ద ఎగువ కాలువ ఆదివారం తెల్లవారుజామున తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. 113/557 కిలో మీటర్ వద్ద కాలువ కుడి గట్టు ఆకస్మాత్తుగా గండిపడింది. భారీగా నీరు వాగులోకి వెళ్లాయి. వాగులోకి నీరు వెళ్లడంతో ఉద్దేహాళ్ సమీపంలో ఉన్న ఆయకట్టులో సాగు చేసిన వరి పంట పొలంలోకి నీరు చెరడంతో రైతులు ఆందోళన చెందారు. ఆదివారం తెల్లవారుజామున గండి పడింది దాదాపు 90 కూనెలు నీరు బయటకు పోయింది. దీంతో ఉదయం 7 గటంలకు రైతులు గమనించి హెచ్ఎల్సీ అధికారులకు సమాచారం అందించారు. కణికల్లు సబ్ డివిజన్ డీఈఈ దివాకర్‌రెడ్డి, సరిహద్దు డీఈఈ ప్రవిణ్‌కుమారెడ్డి ఏ ఈఈలు అల్తాప్ రంజిత్ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. నీటి మట్టన్నీ సరిహద్దులో తగ్గించి గండిపూడ్చేందుకు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గండిపాటు పూర్తిగా మూసివేశారు. మరింత ప్రమాదం తలెత్తకుండా చర్యలు చేపట్టింది గండి పూడ్చివేతకు చర్యలు తీసుకోవడం. తో రైతులు ఆనంద వ్యక్తం చేశారు నేరిహద్దులో ఎక్కువ స్థాయిలో నీర్లు రావడంతో ప్రమాదం జరిగిందని డీతురు దివాకర్ రెడ్డి తెలిపారు. 1600 క్యూస్కెలు రావల్సింది 2000 క్యూసెక్కులు ఈ రోజు వచ్చింది.. శనివారం 18(1) క్యూస్కెలు వచ్చాయని తెలిపారు. యుదప్రాతిపదకన గండి పూడ్చిందకు చర్యలు చేపట్టి గండిపూచ్చం పరిపంట కోతకు వచ్చిన సమయంలో గండిపడి నీరు వాగులోకి వెళ్లడంతో నీరు పంట పోలంలోకి వచ్చి పంటమొత్తం తడిచిపోయేది అని రైతులు ఆందోళన చెందారు. అధికారులు చర్యలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేశారు. సాగునీటి సంఘం అధ్యక్షులు రాజేష్ నటరాజ్, టిడిపి నాయకులు సల్లావరం బాబు, నవీన్, సంగప్ప ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల, నార్పల, గార్లదిన్నె, మండలాలలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్‌కుమార్ హెచ్చరించారు. శింగనమల మండలం తరిమెల గ్రామంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న హిటాచి యంత్రం, టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇళ్లకు, ప్రభుత్వ పనులకు ఇసుక రవాణా చేసుకోవాలనుకుంటే సంబంధిత అధికారులతో తప్పనిసరి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న వారు పగలు మాత్రమే ఇసుక రవాణా చేసుకోవాలని సూచించారు. రాత్రిపూట ఎవరైనా ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలకుంట పూలకుంట సంజీవులు

విశాలాంధ్ర-రాప్తాడు: స్వాతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలకుంట సంజీవులు సేవలు ఎనలేనివని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున కొనియాడారు. పూలకుంట సంజీవులు 27వ వర్ధంతిని ఆదివారం రాప్తాడులో నిర్వహించారు. మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం తాలూకా ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖుడు దివంగత కామ్రేడ్ పూలకుంట సంజీవులు అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా సిపిఐ నాయకత్వంలో పోరాటం చేసి కష్టజీవులు, నిరుపేదల, రైతుల గుండెల్లో నిలిచారన్నారు. సంజీవులు ఆశయాలను ప్రస్తుత సిపిఐ నాయకులు నెరవేర్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రమేష్, గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి వైఎల్ రామాంజనేయులు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, చేతివృదారులు జిల్లా నాయకులు పోతలయ్య, రాప్తాడు సహాయ కార్యదర్శి ఎన్ రామకృష్ణ, ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి ఎం.చలపతి అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ గారు. శాఖ కార్యదర్శులు రెడ్డప్ప, ప్రసాద్ , అజయ్ కుమార్, జీపీ ఓబులేసు, యుగంధర్ రెడ్డి, రఫీ, మహేంద్ర, వడ్డే వెంకటేష్, కుళ్లాయప్ప, నాగరాజు, నాగభూషణ, హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

నీటి తొట్టిలో పడి ఇద్దరు కూలీల దుర్మరణం

పాల వెంకటాపురంలో హృదయ విదారక ఘటన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఉదయం మామిడి తోటలో జరిగిన విషాదం అక్కడి గ్రామస్తులను, కూలీలను తీవ్ర విషాదంలో ముంచేసింది. కూలీ పనికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు పొరపాటున నీటి సంపులో పడి మృతి చెందడం విషాదాన్ని నింపింది. కళ్యాణదుర్గానికి చెందిన తలారి వెంకటేష్ కుటుంబం జీవనం సాగించేది కూలీ పనులపైనే. పాలవెంకటాపురం గ్రామంలో రైతు అమర శేషు అనే రైతు మామిడి తోటను కౌలుకు తీసుకున్నారు. ఆదివారం ఉదయం తోటలో మందు పిచికారి పనికి వెళ్లిన తలారి వెంకటేష్ కుమారులు తలారి నాగేంద్ర (35), తలారి చరణ్ (26) రోజువారీ కూలీకి వెళ్ళి ఇంటి భారాన్ని పంచుకునే యువకులు. పనిలో మధ్యలో దాహం వేసి నీళ్లు తాగే ఉద్దేశంతో తోటలో ఉన్న నీటి సంపుకు చేరుకున్నారు. మొదట సంపులోకి దిగిన నాగేంద్ర కాలుజారి నీటిలో పడిపోగా, తమ్ముడైన చరణ్ అన్నను కాపాడే ప్రయత్నంలో వెంటనే లోపలికి దిగాడు. కానీ ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. అన్నను వదిలి వెళ్లని తమ్ముడు, తమ్ముడిని రక్షించాలనుకున్న అన్న ఇద్దరూ మృత్యువాత పడ్డారు. కొన్ని నిమిషాలు గడిచినా ఇద్దరూ పనికి రాకపోవడంతో తోటి కూలీలు ఆందోళన చెంది నీటి సంపు వైపు వెళ్లగా, నీటిలో తేలుతున్న ఇద్దరి మృతదేహాలు చూసి విలపించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయగా, బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు అన్నదమ్ములను కోల్పోయిన కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. కాగా నాగేంద్ర భార్య ప్రస్తుతం గర్భవతిగా ఉండటంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పేద కుటుంబం కావడంతో అందరికీ తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

జీపు దూసుకెళ్లి 45 గొర్రెలు మృతి



విశాలాంధ్ర-బెలుగుప్ప: మండలంలోని కాలువపల్లి బ్రిడ్జ్ వద్ద ఆదివారం ఉదయం వేగంగా వచ్చిన క్రూజర్ జీపు నియంత్రణ కోల్పోయి గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో యాలేరు గ్రామానికి చెందిన రైతు గొర్రెలు 45 అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రమాదాన్ని చూసిన యజమాని రోడ్డుపై బోరున విలపించారు. ఈ ప్రమాదంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, వాహనదారులు వేగ నియంత్రణ పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పాటు రైతులు రోడ్డుపై బైఠాయించడంతో అక్కడికి చేరుకున్న బెలుగుప్ప పోలీసులు కళ్యాణ్‌దుర్గం ఆర్డీవో వసంతబాబు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు గొర్రెల యజమానికి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చొరవ చూపిస్తామని చెప్పడంతో శాంతించారు.

కోటిసంతకాల సేకరణ

విశాలాంధ్ర-విడపనకల్లు : పాల్తూరు గ్రామపంచాయతీలో వైసీపీ ఆధ్వర్యంలో వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ నిర్వహించారు. రాయలసీమ విద్యార్థి విభాగం యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధానం అమలు జరిగితే పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలు వైద్య విద్యకు దూరమవుతరన్నారు. ప్రతిఒక్క రాజకీయ పార్టీ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమరెడ్డి, భరత్ రెడ్డి, కన్వీనర్ కురుబ రమేష్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఈశ్వర్ హామీ

విశాలాంధ్ర-పామిడి: మండలలోని జి.కొట్టాల గ్రామ పర్యటనలో ఎమ్మెల్యే జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌కి వృద్ధురాలు పెన్షన్ రాకపోవడమని విన్నవించుకుంది. ఆమె లేవలేని పరిస్థితిని గమనించిన ఈశ్వర్ స్వయంగా కూర్చుని వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్ మంజూరు అయ్యే వరకు ప్రతినెలా రూ.2000 తానే అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాసులు రెడ్డి, జింకల సంజీవ్ కుమార్, గౌస్ పీరా, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో దేరంగుల ఆదినారాయణ భార్య లక్ష్మి కూతురు సంగీత మనవడు తేజస్వర్ కుటుంబ సభ్యులు ఆదివారం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

మిత్రుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన కుళ్ళాయిస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న 1991-92 బ్యాచ్ విద్యార్థులు మిత్రులు ఆదివారం కుళ్ళాయిస్వామి రూ.35వేల ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నాగరాజు, సఫ్లయర్ అమీర్, చెలిమి ఆదినారాయణ, గవ్వల సుబ్బయ్య సుబ్బయ్య, పాల్గొన్నారు.

క్రీడలు జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: క్రీడలు జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి:అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ పేర్కొన్నారు. పీవీకెకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) లో మూడు రోజుల పాటు జోష్‌గా సాగిన ఇంటర్ జూనియర్ కళాశాలల క్రీడా మహోత్సవం స్పోర్ట్స్ టెక్ -2కె 25" అంగరంగ వైభవంగా ముగిసింది. వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ క్రీడలు ఉత్తేజభరితంగా కొనసాగి విద్యార్థుల్లో పోటీ శక్తిని మరింతగా పెంచాయి. అనంతరం అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ విజేతలకు పతకాలు, ట్రోఫీలు ప్రదానం చేశారు. అన్ని విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ చదువుతో పాటు క్రీడలను రెండింటినీ సమానంగా అభివృద్ధి చేసుకున్న విద్యార్థులే భవిష్యత్తులో ముందంజలో ఉంటారు" అని సూచించారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ.. ప్రతి ఏటా క్రీడా వసతులను మరింత విస్తరించి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే అథ్లెట్ల తయారీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా కళాశాల ముందుకు సాగుతోంది. కళాశాల ప్రిన్సిపాల్ డా.రమేష్‌బాబు, కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా.వైభవ్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, ఏఓ డా.మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

గానుగ మెహతాజ్‌ను పరామర్శించిన యూజెఏసీ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న గానుగ మెహతాజ్‌ను యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ (యూజెఏసీ) నాయకులు ఆదివారం పరామర్శించారు. డీసీఎంఎస్ పరిధిలో గత 12 సంవత్సరాలుగా షెడ్డు వేసుకొని బంకు నడుపుకుంటున్న మెహతాజ్‌పై ఇటీవల అధికారుల నిర్లక్ష్యం, దౌర్జన్యం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై పాయిజన్ తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు కమిటీ వెల్లడించింది. మెహతాజ్‌కు ముగ్గురు పిల్లలు ఉండగా, తండ్రి ఫకీరు, తల్లి ఇంటి పనుల్లో మాత్రమే ఉండే సాధారణ పేద కుటుంబం. షెడ్డును తొలగించమని పలుమార్లు ఒత్తిడి చేయడంతో పాటు బలవంతంగా దాడి చేసి తొలగించారని.. కుటుంబసభ్యులు ఆరోపించారు. తన సమస్యను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి న్యాయం జరగకపోవడంతో పరిస్థితి మరింత దిగజారినట్లు యూజెఏసీ పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, రెండు సెంట్ల స్థలాలు ఇచ్చి ఉంటే మెహతాజ్ ఇలాంటి పరిస్థితికి చేరుకునే అవసరం ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. పాయిజన్ తాగే ముందు విడుదల చేసిన వీడియోలో కూడా తన పరిస్థితికి కారణమైన వారి పేర్లు వెల్లడిస్తూ సహాయం కోసం మొరపెట్టుకున్నప్పటికీ స్పందన రాలేదని కమిటీ పేర్కొంది. మెహతాజ్‌కు మెరుగైన వైద్యం అందించేలా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని యూజెఏసీ డిమాండ్ చేసింది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గానుగ మెహతాజ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాని యునైటెడ్ జేఏసీ కన్వీనర్ సి.జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ పేర్కొన్నారు. 18 నెలల కాలంలో మైనార్టీలపై వేధింపులు కక్ష సాధింపులు ఎక్కువయ్యాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు రహంతుల్లా, కమల్ భూషణ్, సీపీఐ ఖాజా, వేముల నదీం, మహబూబ్ బాషా, జేఎం భాష, జావీద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-యాడికి: డిసెంబర్ 11న తేదీన అనంతపురంలలిత కళాపరిషత్‌లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. శతాబ్ది వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుసి.జాఫర్ తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అనంతపురం జిల్లాలో వంద సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన కమ్యూనిస్టు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మతోన్మాద విధానాలను ఎండగట్టిందన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివాయి జమా భూములు పేదలకు పంచడం, భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు దాదాపు లక్ష ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐ దన్నారు. అంతేకాకుండా సాగునీరు, తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయదానికి, కృష్ణ జలాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీని అనంతపురం జిల్లాలో తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్‌రెడ్డి బలోపేతం చేశారన్నారు. అనంతర కాలంలో ఐదు కళ్ళు సదాశివన్, వీకే ఆదినారాయణ రెడ్డి ,జిల్లాలో పేదల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. 1948 సంవత్సరంలో సిపిఐ పార్టీ మొదటి జిల్లా మహాసభ ఉరవకొండలో నిర్వహించడం జరిగిందన్నారు. ఉరవకొండ ప్రాంతంలో కూడా రాకెట్ల నారాయణరెడ్డి, చాయపురం రంగన్న, కోటిరెడ్డి లాంటి ఎంతోమంది యోధులు కమ్యూనిస్టు పార్టీలో చురకైన నాయకులుగా పనిచేసి పేదల పక్షాన నిలబడ్డారన్నారు.

పూజారులపై దాడులు ఆపాలి : సాకే శైలజానాథ్

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని దుర్గాంజనేయ స్వామిని వైసీపీ శింగనమల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదివారం దర్శించుకున్నాడు. దర్శనం అనంతరం, అర్చకుడిపై దాడిని ఖండించారు. మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ శింగనమల మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ దుర్గాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడితో జరిగిన సంఘటనపై వివరణ అడిగి తెలుసుకున్నారు. ఆలయ దర్శనానంతరం, ఆలయ ప్రధాన అర్చకులు రమణాచారి జరిగిన సంఘటన వివరాలను మాజీమంత్రికి వివరించారు. శైలజనాథ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో దేవుడి సేవలో ఉండే పూజారులపై దాడులు జరగడం దారుణం. ఇది రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందని, దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయ అర్చకులకు తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పూల ప్రసాద్, శ్రీరామి రెడ్డి, హెూటల్ శీన,శ్రీ రంగ రాయల చెరువు ప్రెసిడెంట్ బెస్త వెంకటనారాయణ, వైసీపీ నాయకులు నాగవర్ధన్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధిద్దాం

ఎమ్మెల్యే కాలువ

విశాలాంధ్ర-కణేకల్లు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో అఖండ మెజారిటీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలకు సూచించారు. మండలం లోని హనకనహాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి రోడ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ ప్రభుత్వం విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. జగన్ అన్ని వ్యవస్థలను కుప్పకూల్చి పది లక్షల కోట్ల అప్పు మిగిల్చారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించేందుకు చంద్రబాబు కంకణ బద్ధులయ్యారన్నారు. సామాజిక పెన్షన్ల పెంచడంతో పాటు ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇవ్వడం ,తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుం దన్నారు. మరో వైపు రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారన్నారు. ఏప్రిల్ నుండి దశల వారీగా జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని పార్టీ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దాం

ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పంపనూరు ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణానికి సమీపంలో రూ. 30 లక్షల స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో 22 సౌచాలయాల (మరుగుదొడ్ల) నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నూతన పాలక మండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ చైర్మన్ స్థానం కోసం, స్వామికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఎంతో మంది పోటీ పడ్డారన్నారు. కానీ మొదటి నుంచి స్థానికుడైన వేణుగోపాల్ రెడ్డికి ఈ అవకాశం కల్పించాలనుకున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని మీ హయాంలో ఆలయ అభివృద్ధి బాగా జరగాలన్నారు. ఇక్కడికి వచ్చే వేలాది మంది భక్తులకు త్వరగా దర్శనం కావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. రూ.14.50 కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. ఈ నిధుల కోసం ముఖ్యమంత్రితో పాటు దేవాదాయశాఖ మంత్రి, ఇతర అధికారుల వద్దకు వెళ్దామని అంతా కలసి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్దామన్నారు. రాష్ట్రంలోనే ఈ క్షేత్రం గురించి అంతా చెప్పుకునే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు.

పాఠశాలలో బోర్ వేయించిన టీడీపీ నాయకుడు

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలో కైరేవు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం పూట ఇంటి నుంచి నీళ్లు తెచ్చుకునే వాళ్ళు. అందులో శ్రీరామ్‌రెడ్డి వాటర్ రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇది గ్రహించిన గ్రామస్తులు ఉపాధ్యాయులు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బోయ రామాంజనేయులు దృష్టికి తీసుకు వెళ్ళగా ఆదివారం సొంత నిధులతో ప్రాథమిక పాఠశాలలో బోర్ వేయించగా నూట నలభై అడుగుల్లో నీరు సమృద్ధిగా పడ్డాయని తెలిపారు. తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విషయం తెలపగానే శాశ్వతంగా పరిష్కారం చూపాలని నిర్ణయించుకుని బోర్ వేయించాను, దేవుడి దయ వల్ల సమృద్ధిగా నీరు పడటం ఆనందం గా ఉందని సంతోశాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గాజుల మనోహర్, స్కూల్ కమిటీ చైర్మన్ కళేశ్వర్, లక్ష్మామూర్తి, అంజి, కర్రీన్న, తలారి తిమ్మరాజు, బ్రహ్మయ్య, ఉపాధ్యాయుడు మురళి గ్రామస్తులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 8, డిసెంబర్ 2025

కురబలు చదువులో రాణించి ఐకమత్యంలో పదవులు సాధించాలి

మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: కర్ణాటక రాష్ట్ర కోలార్ జిల్లా ముళబాగల్‌లో ఆదివారం నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పాల్గొన్నారు. కనకదాస విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మంత్రి మాట్లాడుతూ కురుబలు ఐకమత్యంగా ఉండి రాజకీయంగా పదవులు సాధించాలని కోరారు. విద్యార్థి దశ నుంచి కురుబలు ఉన్నతమైన చదువులు చదివి దేశస్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి ఉన్నతమైన స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శ్రీ శివానంద స్వామి, కర్ణాటక మాజీ మంత్రులు రేవణ్ణ, వత్తూరు ప్రకాష్, ఎంపీ పార్థసారథి తదితరులు హాజరయ్యారు. అనంతరం కురుబ కులస్తులు 2 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ భక్త కనకదాసు కళ్యాణ మండపంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టసభల్లో సమాన హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర-గోరంట్ల : మండల కేంద్రంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా నాయకురాలు బీ.జయలక్ష్మమ్మ, సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు హాజరయ్యారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం మహిళా సమైక్య ప్రతి స్థాయిలో పోరాటం చేస్తుందని, సాధించేంత వరకు కృషి కొనసాగుతుం దన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఆడపిల్ల రాత్రి సమయంలో కూడా భయపడకుండా నడిచే పరిస్థితి రావాలంటే ప్రభుత్వాలు బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు. మహిళల పట్ల ప్రభుత్వాలు మొండి వైఖరి చూపుతున్నాయని, మహిళలు ఇప్పుడు అన్నివైపులా ఐక్యంగా హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఆకాసంలా పెరుగుతున్న ఇళ్ల బాడుగలతో పేద మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు భూమిని మహిళల పేరుపై వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, అలాగే ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ నాయకులు వెంకటేశులు, సుధాకర్ మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం తమ మద్దతు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల మహిళా సంఘ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించగా, మండల కమిటీ నాయకురాలిగా కామ్రేడ్ సుకన్య గారు, సహాయక కార్యదర్శిగా మంజుల సువర్ణమ్మను ఎన్నిక చేశారు. అలాగే 9 మంది సభ్యులతో మండల కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని సీసీగిరి గ్రామానికి చెందిన యంజారప్ప (34) ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు యంజారప్ప బెంగళూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు ఆదివారం సెలవు దినం కావడంతో స్వగ్రామానికి భార్యతోపాటు పిల్లలు కలిసి శనివారం వచ్చారు. ఆదివారం మడకశిర మండలం కోతలగుట్ట గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు వ్యవసాయ పనుల వద్దకు ట్రాక్టర్‌లో వెళ్లాడు అకస్మాత్తుగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది దీంతో యంజారప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లి దిగ్భ్రాంతికి గురి అయింది మృతునికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి చెందడంతో సిసిగిరి గ్రామంలో విషాదం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పండుగ వాతావరణంలో జలహారతులు

రైతుల్లో పెరుగుతున్న ఉత్సాహం. టీడీపీ నాయకుల్లో సందడి

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం రైతులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కృష్ణా జలాలు రానే వచ్చాయి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబుతో ఆదేశాల మేరకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిల కృషితో నేడు కృష్ణ జలాలు హంద్రీనీవా కాలువల గుండా పరవళ్ళు తొక్కుతున్నాయి. కరువు కాటకాలతో సతమతమవు తున్న మడకశిర నియోజకవర్గానికి కృష్ణ జలాలు రావడం వరంగా మారింది. గతంలో మాజీ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో కృష్ణా జలాలను రైతులకు అందించే ప్రయత్నంలో హంద్రీనీవా కాలువలను తవ్వి విశ్వ ప్రయత్నం చేశారు. కృష్ణమ్మ జలాలతో చెరువులకు నీరు చేరితే వ్యవసాయ బోరుబావులోనూ తాగునీరు బోరు బావుల్లోను సమృద్ధిగా నీరు చేరి గ్రామాలు సస్యశ్యామలంగా విరాజిల్లుతాయి. అమరాపురం మండల ప్రజలు అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కరువు సీమ రాయలసీమకు కృష్ణా జలాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆదివారం అమరాపురం మండలం అలధపల్లి దగ్గరకు కృష్ణా జలాలు చేరుకోగానే టీడీపీ మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మీసేవ నిరంజన్, మద్దన కుంట పంచాయతీ కన్వీనర్ రవికుమార్ అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, సహకార శివకుమార్, పూజలు జలహారతులు ఇచ్చారు. బసవన్నపల్లి పరిసర ప్రాంతంలోని హంద్రీనీవా కాలువలోకి కృష్ణా జలాలు చేరడంతో ఆనందంతో కేకలు వేశారు.

ప్రెడెంట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి పట్టణ పరిధిలోని బీడుపల్లిలో ఉన్న సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఆదివారం జర్మనీలోని అనహత స్టిఫ్టుంగ్ ఫౌండేషన్ సహకారంతో బి.టెక్ మరియు బిబిఎ అడ్మిషన్ల కోసం 11వ సాయి ప్రుడెంట్ స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష కోసం అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల అన్ని ప్రాంతాల నుండే కాకుండా కర్నూల్, నంద్యాల, చిత్తూరు, తిరుపతి,ప్రకాశం, కాకినాడ, తాడేపల్లి గూడెం, రాజమండ్రి,పిఠాపురం తదితర ప్రాంతాల నుండి 4,300 మంది విద్యార్థులు హాజరు అవ్వడంతో కళాశాలకు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా పరీక్షలో అర్హత సాధించి ప్రతిభా వంతులైన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో పాటు ఉచిత విద్యను అందిస్తామని, దీనివల్ల అర్హులైన పేద విద్యార్థులు ఆర్థిక పరిమితులు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించవచ్చని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. మరిముఖ్యంగా 10వ తరగతి పాసైన విద్యార్థులు పేదరికం వల్ల విద్యకు దూరం కాకుండా వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా సాయి ప్రూడెంట్ స్కాలర్షిప్ అనేది సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ కాలేజ్ పుట్టపర్తి వారిచే ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతోంద న్నారు. బీటెక్ బీబీఎ వంటి కోర్సులకు 100 శాతం వరకు ఫీజు మినహాయింపు ఉంటుం దన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ఎస్.బి వెబ్‌సైట్‌ను వారి సోషల్ మీడియా (ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్) వంటి స్కాలర్‌షిప్ వెబ్‌సైట్‌లలో తాజా అప్‌డేట్‌లు చూడవచ్చునని పేర్కొన్నారు.

కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర గుడిబండ : మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం చెరువును కృష్ణా జలాలతో నీళ్ల నింపుతున్న క్రమంలో గుడిబండ మండలంలోని హిరేతుర్పి దాసరపల్లి హెచ్.గొల్లహట్టి సమీపంలో హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలకు ఆదివారం టీడీపీ నాయకులు జలహారతి నిర్వహించి గంగా పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు యస్.చిత్తయ్య, నాగభూషణ్ మాట్లాడుతూ జలాలు మా ప్రాంతానికి తీసుకురావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరికెర గ్రామ పంచాయతీలోని టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

10న ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 10వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తున్నామని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిరిడి సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి రాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ శిబిరం పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప, శ్రీ షిరిడి సాయిబాబా సేవ సమితి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు తమ వెంట తీసుకొని రావలెనని తెలిపారు. చిన్న పిల్లలకు వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. కంటి పరీక్షలు కంటి ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. కంటి ఆపరేషన్ కొరకు ఉచిత ప్రయాణ ఖర్చులు ఉచిత వశక్తి కూడా కల్పించబడునని తెలిపారు.

9న జూడో జూనియర్ అండ్ క్యాడేట్ ఎంపికలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 9న జూడో జూనియర్ అండ్ క్యారెట్ జిల్లా ఎంపికలు పట్టణంలోని జీవి ఈ జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జూడో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలకు హాజరు అయ్యే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు సంబంధిత పత్రాలతో హాజరుకావాలని తెలిపారు. క్రీడలను పెంపొందించుకొని ఆరోగ్యంతో పాటు ఉద్యోగం కూడా పొందే అవకాశం ఉందని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

ఉత్సాహభరితంగా జరిగిన క్రికెట్ మ్యాచ్



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా జరిగిందని క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ధర్మవరం, హిందూపురం మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది అని, హిందూపురం జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది అని తెలిపారు. ధర్మవరం జట్టు 40 ఓవర్లలో 242/10 స్కోర్ చేసింది అన్నారు.ధర్మవరం బ్యాటింగ్‌లో టి. గణేష్ 98 బంతుల్లో 89 పరుగులు చేయగా సి.జావిద్ 30 బంతుల్లో 43 పరుగులు, కుంధన్ 27 బంతుల్లో 31 పరుగులు చేశారన్నారు. రిప్లయ్‌గా హిందూపురం 187 పరుగులకు ఆలౌట్ కాగా హిందూపూర్ కు చెందిన చరణ్ 51 బంతుల్లో 50 పరుగులు చేయడం జరిగిందన్నారు. ధర్మవరం బౌలర్లలో ఎం కుందన్ 3 వికెట్లు, సాయి సంతోష్ 2 వికెట్లు తీశారన్నారు. అనంతరం ఆస్ట్రో ఫ్యాషన్ యజమాని హరి రెండు జట్ల ఆటగాళ్లకు భోజనం ఏర్పాటు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత క్రికెట్ ఆటగాడు శిఖర్ ధావన్‌కు ప్రపంచంలోనే అతి పెద్ద అభిమాని అయిన శంకర్ ధావన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్లేయర్ ఎం. కుంధన్, బ్యాటరీ గణేష్‌లకు స్పోర్ట్స్ టీషర్టులను బహుకరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. మ్యాచ్ తర్వాత ఆర్డీటీ ఏరియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు క్రికెట్ కోచ్ రాజశేఖర్ జట్లను అభినందించారు.

వాల్మీకి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో ధర్మవరం నియోజవర్గ పరిధిలో వాల్మీకి ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ కార్యవర్గంతో పాటు డివిజన్ పరిధిలో ఉన్న వివిధ మండలాల కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షులుగా బి. నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా కె.చంద్రశేఖర్, కోశాధికారిగా జె.భాస్కర్, గౌరవాధ్యక్షులుగా వెంకటశివను ఏకగ్రీవంగా రాష్ట్ర, జిల్లా బాధ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా మండలాల ఉద్యోగులతో పాటు రాష్ట్ర నాయకులు బి.ఈశ్వరయ్య, ముత్యాలప్ప, శివయ్య, సోమశేఖర్, బిజగదీష్, జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి బి.సూర్యనారాయణ కోశాధికారి రామకృష్ణతో పాటు గౌరవాధ్యక్షులు వెంకటేష్ జెన్నే నాగప్ప, బి.నాగరాజు, చెన్నుడు, వెంకటేశ్, మాధవరాజు, రమేష్, జినాగప్ప, ఆంజనేయులు, నాగరాజు ప్రసాద్, వారదప్ప, బాలరాజు కొండన్న, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కుమారి దీపికకు నేడు ఘన సన్మానం

విశాలాంధ్ర-అమరాపురం: హేమావతి గ్రామపంచాయతీ పరిధిలోని తంబాలహట్టి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుమారి దీపిక ఈరోజు ప్రపంచస్థాయి అంధ మహిళల టి-20 క్రికెట్ వరల్డ్ కప్ లో భారత జట్టుకు సారథ్యం వహించి అద్భుత విజయాన్ని దేశానికి అందించిన సందర్భంగా 08వ తేదీ మధ్యాహ్నం 2.00గంటలకు మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నారు. అమరాపురం మండలం టీడీపీ కన్వీనర్ కృష్ణమూర్తి ఆమె సాధించిన ఈ విజయంమా మడకశిర నియోజకవర్గానికెంతో గర్వకారణం అన్నారు. మండలవ్యాప్తంగా ఉన్న టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు, క్రికెట్ అభిమానులు ప్రజా ప్రతినిధులు, క్రీడాభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి కోరారు.

పెనుకొండ బాబయ్య దర్గాకు చాదర్ సమర్పించిన ఎస్పీ

విశాలాంధ్ర-పెనుకొండ: బాబాయ్య స్వామి ఉరుసు మహోత్సవంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ బాబయ్య స్వామికి చాదర్ సమర్పించారు. తొలుత జిల్లా ఎస్పీ గారికి బాబాయ్య స్వామి దర్గా వంశ పారంపర్య ముతవల్లి తాజ్ బాబా పకీర్లతో డప్పులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు తలపైన గలఫ్ పూల చాదర్ శిరస్సుపై మోస్తూ తీసుకెళ్లి దర్గాలోని స్వామివారి సమర్పించారు. అనంతరం స్వామివారి వద్ద జిల్లా ఎస్పీ ముజావర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాలు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని బాబాయ్య స్వామి వంశస్థులు, దర్గా పీఠాధిపతులు తాజ్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నర్సింగప్ప, సిఐ రాఘవన్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్‌లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయం ఆధ్వర్యంలో గురుస్వామి విజయకుమార్, ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి జయప్రకాష్, అయ్యప్ప మాల ధారణ భక్తాదుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి విజయకుమార్, ఆలయ అధ్యక్షులు బండపల్లి జయప్రకాష్ మాట్లాడుతూ ఏర్పాట్లన్నీ చేశారు. తొలుత అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి వివిధ పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించిన తర్వాత వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ప్రత్యేక పల్లకిలో ఆ అయ్యప్ప స్వామి ఉత్సాహ విగ్రహాన్ని ఆశీసులు చేసి, పట్టణంలోని కేరళ వాయిద్యాలతో ఊరేగించారు.

సజావుగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు ఆది వారం (ఎన్ఎంఎంఎస్) సజావుగా నిర్వహించామనిఅసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆఫీసర్ లాజర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని జీవి ఈ జెడ్పీ గర్ల్స్ హైస్కూల్లో 192 మందికి 189 మంది హాజరు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 192 మందికి 189 మంది విద్యార్థులు హాజరు, కొత్తపేట ఎస్పిసిఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో 163 మందికి 159 మంది హాజరు, కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో 168 మందికి 163 మంది హాజరయ్యారని చెప్పారు. మొత్తం మీద 97.9 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. పరీక్షా ఫలితాలు ఫిబ్రవరి మాసాంతం లోపు ప్రకటించబడునని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంపికైన వారికి తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదువు చదివిన వారికి మాత్రమే సంవత్సరానికి 12,000 చొప్పున ప్రత్యేక పారితోషికం లభించునని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా సుమన, రామకృష్ణ, పద్మావతి, లక్ష్మీనారాయణ రెడ్డిలతోపాటు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు వ్యవహరించారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్‌నాయుడు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్ నాయుడు నియమితులయ్యారు. పుట్టపర్తిలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రం అందజేశారు. ముదిగుబ్బ పాతూరు గ్రామానికి చెందిన ప్రకాష్ నాయుడు బీజేపీలో పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, జిల్లా-రాష్ట్ర కమిటీల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి , జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పసుపులేటి వెంకటేష్, జాస్తి అశోక్ కుమార్, పీవీ శివకుమార్, ఆర్వేట్ గంగులప్ప, దేశ నారాయణ పాల్గొన్నారు.

జీవవైవిధ్య పంటలతో అధిక ఆదాయం

విశాలాంధ్ర-బత్తలపల్లి: జీవవైవిధ్య పంటలతో రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇంచార్జ్ సాకే గంగమ్మ, ఎల్ వన్ నరసింహులు పేర్కొన్నారు ఆదివారం బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో రైతు నాగలక్ష్మి పొలంలో ఏటీఎం మోడల్, పీఎండీఎస్ మోడల్ విత్తనాలు సాగు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకు తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేసుకుని అధిక ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. ప్రకృతితో ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా జీవామృతం, ఘనజీవామృతం వివిధ ద్రావణాలు రైతులు ఇంటి వద్ద తయారుచేసుకొని పంటలకు పిచికారి చేసుకోవాలన్నారు. ఏటీఎం మోడల్ ద్వారా కూరగాయలు సాగు చేస్తే నిరంతరం రైతుకు ఆదాయం కలుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ఎంతో సాగుచేసిన పంటల ఆహారం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. కావున ప్రతి రైతు జీవామృతం తయారు విధానంతోనే పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఎల్ టు ముత్యాలప్ప, ఎన్ఎఫ్ఎ కీర్తన, ఎల్ త్రిలు ముల్లగూరు అంబికా, అమృత, లలిత, ఎంఎంఎల్ఎఫ్ రవీంద్ర నాయుడు, వీరారెడ్డి, దినేష్ బాబు, ప్రసన్నకుమార్, మల్లికార్జున, వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి - 11 మంది అరెస్ట్

విశాలాంధ్ర-గాండ్లపెంట: మండల పరిధిలో పేకాట జరుగుతున్న శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి 11 మంది జూదరులను అరెస్టు చేశారు. పీఎస్ఐ క్రాంతి సమాచారం మేరకు, ఆయన సిబ్బంది మరియు స్పెషల్ పార్టీతో కలిసి దాడి చేయగా, జూదంలో నిమగ్నమైన వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 8,400 నగదు, 11 ద్విచక్ర వాహనాలు, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పేకాట, బహిరంగ మద్యం సేవనం, సారా తయారీ అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పీఎస్ఐ క్రాంతి ప్రజలను కోరారు.

అమడగూరు పాత్రికేయుల నూతన అధ్యక్షుడిగా రమణ..

విశాలాంధ్ర-అమడగూరు: మండల పాత్రికేయుల యూనియన్ నూతన అధ్యక్షుడుగా యం.రమణప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక శ్రీ చౌడేశ్వరీదేవి కల్యాణ మండపంలో మండల విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. మండల పాత్రికేయుల నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.మండల అధ్యక్షుడుగా యం.రమణప్ప (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షుడుగా సోమగుట్ట లక్ష్మీపతి (విశాలాంధ్ర), కే.గంగాధర్ (జనసేన),ప్రధాన కార్యదర్శిగా చంద్ర శేఖర్ (ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యక్షుడిగా జి.రమేష్ ప్రజాశక్తి, యం.శివరాము (ఆంధ్రప్రతి), గౌరవ సలహాదారులుగా జి.నరసింహులు (మనం)కోశాధికారిగా పి.రవిచంద్ర,(యువతరం),ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోమశేఖర్ (అధికార జ్యోతి), కార్యవర్గ సభ్యులుగా పి.సుధాకర్ (జనసూర్య) శ్రీనివాసులను, వేణుగోపాల్, రామాంజులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎ.పి.జే.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యల్లంరాజు పాత్రికేయులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఫీజు చెల్లించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు రెగ్యులర్, ఓపెన్ స్కూల్, విద్యార్థులు ఫీజులు చెల్లించాలని. జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప, తెలిపారు. 9వ తేదీలోపల ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు 125 రూపాయలు చెల్లించాలన్నారు. ఒకేషనల్ విద్యార్థులు ఫీజుతోపాటు అదనంగా రూ.60లు, 12వ తేదీ వరకు అపరాధ రుసుము రూ.50లు, 15వ తేదీ వరకు రూ.200లు అపరాధ రుసుము, 18వ తేదీ వరకు రూ.500లు అపరాధ రుసుము చెల్లించాలన్నారు. సూచించారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న జెడ్పీటీసీ అనంతరాజు

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామ సమీపంలోని దేవరబండ వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం ఘనంగా వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పూజ వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేత,జెడ్పీటీసీ సభ్యులు బి.అనంతరాజు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువ కప్పి పూలమాల వేసి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్లు నరసప్ప, లైన్మన్ మూర్తి, పవన్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-బత్తలపల్లి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి దివ్యాంగులు ఆదివారం బత్తలపల్లి నాలుగు రోడ్లు కూడలిలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి,ఆయన వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన పథకాలపై వివరించారు. టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉమ్మల చంద్రశేఖర్, నెత్తివారంపల్లి కిష్టయ్య, వికలాంగుల సంఘం మండల నాయకులు జనార్ధన్ నాయుడు, శివయ్యలున్నారు.

టీడీపీ మండలం ప్రధాన కార్యదర్శిగా చంద్ర మాణిక్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా సిద్దరాంపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చంద్ర మాణిక్యాన్ని నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన జిల్లా నాయకులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మండల వ్యాప్తంగా మరింత బలపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకట నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, టౌన్ కన్వీనర్ కేశప్ప, మాజీ ఎంపీపీ బాలు, లావణ్య గౌడ్, మాజీ డీలర్ జయరాం, ఉలక్కి, మంజు, కుమార్, సుదీర్ పాల్గొన్నారు.

11న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 11వ తేదీన కాలేజీ సర్కిల్లో భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆదివారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం కాలేజ్ గ్రౌండ్‌లో ప్రజా సమావేశం, అలాగే ధర్మవరం ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు అత్యంత భారీ స్థాయిలో నిర్వహించబడనున్నాయని తెలిపారు. ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్‌యాదవ్ విచ్చేయనున్నారని, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీయే నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహించిన ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం జరిగిందని అధ్యక్షులు నాగేంద్ర, కార్యదర్శి జయరాం, క్యాంపు చైర్మన్ వెంకట నాగార్జున తెలిపారు. శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా, నేత్రజ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. శిబిరంలో 90 మంది కంటి రోగులు పాల్గొనగా 46 మంది ఆపరేషనుకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఉచితంగా ఆపరేషన్లు చేయించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that my client Mr. SAIDAM SREENIVASULU, Son of Late S. Venkataramappa, permanent resident of No.2-262-18, Chandrababu Nagar, Dharmavaram Town, Sri Sathya Sai District, Andhra Pradesh, Presently at No.6.,1st Cross, Bhakthamarkandeya Layout, Mysore Road, Bengaluru - 560 026, - 560 073, has lost the original Sale Deed dated 05-01-2006 which is duly registered as Document No.KRI-1-11822/2005-06, of Book I, Stored in CD No. KRID 168, in the office of Sub Registrar, Krishnarajapuram, Bengaluru, executed by Smt. Muniyamma and others in favor of N. Narayanaswamy & Sale Deed dated 05-09-2007 which is duly registered as Document No.KRI-01900/2007-08 of Book I, Stored in CD No. KRID 301 in the office of Sub Registrar, Krishnajapuram, Bengaluru, executed by the said Sri.N. Naranaswamy, in favour of me and he lost the said sale deeds at Dharmavaram Railway Station. In this regard my client lodged a complaint at Dharmavaram Railway Station Police Station, Andhra Pradesh on 13-04-2024. Any person found the said Sale Deed, they may contact at the address mentioned above within 10 days from the date of this Notice.

SCHEDULE PROPERTY

All the piece and parcel of Property bearing Sy. No.16/P6, measuring to an extent of 1 Acre, situated at Kannur Village, Bidarahalli Hobli, Bangalore East Taluk, earlier Bangalore South Taluk, now comes under the limits of BBMP, Bengaluru, and bounded on

East by : Government Road,
West by : Land belonging to Sri. Venkateshappa and Smt. Rathnamma,
North by : Land belongs to Sri. Krishnappa and
South by : Land belongs to Sri. Sharath

N.R. HARISHA Advocate
NO.1, 5th Cross, 2nd Main Road Opp. Hotel Kanishka Grand Gandhinagar, Bengaluru -560 009
Mobile - 9916221426
Place : Bengaluru Date : 07-12-2025

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 8, డిసెంబర్ 2025

పీఆర్‌సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి ... ఎస్‌టీయూ

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: ఉపాధ్యాయ, ఉద్యోగుల దీర్ఘ కాలంగా సమస్యలను పరిష్కరించే వాటిలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని అదేవిధంగా 2023 జూన్ ఒకటి నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సిని నేటి వరకు అమలు చేయకపోవుటాన్ని జిల్లా ఎస్‌టియు వార్షిక కౌన్సిల్ సమావేశం తీవ్రంగా తప్పుపట్టింది. ఆదివారం జిల్లా 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం అధ్యక్షులు ఎస్. రమణారెడ్డి అధ్యక్షతన సి పి ఐ కార్యాలయంలో జరిగింది .ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్.రమా రెడ్డి మాట్లాడుతూ 2023 జూన్ ఒకటి నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని ఇంతవరకు ప్రభుత్వం కమిషన్ చైర్మన్ నియమించక నియమించి పోవడం సిగ్గు చేటని ఉద్యమం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసే సమయం ఆసన్నమైందని రమణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో ఎస్ టి యు పటిష్టతను పెంచి ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి అనేక సమస్యలపై ప్రాతినిధ్యం చేస్తూ ఎస్ టి యు జిల్లా నలుమూలల మన సంఘం బల పడిందని సభ్యుల సంఖ్యా బలం పుంజుకుందని దీనికి కారణం ఉపాధ్యాయల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే వాటిలో ముందంజలో వున్నమదునేనని ఆయన తెలిపాకు.రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.సూర్యుడు వివిధ అంశాలపై మాట్లాడడం జరిగినది.రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణమూర్తి విద్యారంగ సమస్యలపై మాట్లాడటం జరిగినది.ఎన్నికల అధికారి, పరిశీలకులు నాగరాజు, గోకారి మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎస్ టి యు మరింత బలోపేతం అవుతుందని తెలియజేశారు. ఈ జిల్లా కౌన్సిల్ సమావేశం లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కార్యవర్గం లో జిల్లా అధ్యక్షుడు గా ఎస్. రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎస్.రామాంజనేయులు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి గా జి.మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు గా 20 మంది, రాష్ట్ర కౌన్సిలర్ లు గా 17 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకైనారు. వీరందరికీ రాష్ట్ర సమితి శుభాకాంక్షలు తెలుపింది. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,నగర, మున్సిపల్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలుషితమవుతున్న మంచినీరు..

- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- మేకలచెరువు గ్రామస్తుల ఆవేదన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని మేకల చెరువు గ్రామ ప్రజలు తీవ్రమైన మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో అమలులో ఉన్న జలస్రవంతి మంచినీటి పథకానికి చెందిన ప్రధాన పైపులైన్ తోపు వద్ద పలుచోట్ల లీకై రోజుకు వందల లీటర్ల నీరు వృథాగా పోతున్నట్లు స్థానికులు వెల్లడించారు.లీకైన నీరు పక్కనే ఉన్న గుంతల్లో నిల్వ చేరి మురికిగా మారుతోంది. అదే మురుగునీరు తిరిగి పంచాయతీకి చెందిన పైపులైన్‌లోకి చేరి కలుషితమై ప్రజలకు సరఫరా అవుతోంది. దీంతో గ్రామస్తులు తెలియకుండానే మురికినీరు తాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు పంచాయతీ కార్యదర్శి, వాటర్‌మ్యాన్, సంబంధిత అధికారు లకు ఈ సమస్యను తెలియజేసినా నిర్లక్ష్యం చూపడంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది. ఒకవైపు ప్రభుత్వాలు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పథకాలు అమలు చేస్తుండగా, గ్రామస్థాయిలో అధికారులు చేసిన నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతోంది. అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెన్నంపల్లిలో బస్ షెల్టర్ నిర్మాణం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండలం అచ్చంపల్లి పంచాయతీ చెన్నంపల్లిలో బస్సు షెల్టర్ నిర్మాణం కోసం పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం సర్పంచ్ కోకా ముత్యాలమ్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పనులను వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతున్నామని సర్పంచ్ తనయుడు కోకా రమేష్ తెలిపారు గ్రామస్తులు సమన్వయంతో పనులు పూర్తి చేస్తామని ఎందుకు ఎమ్మెల్యే అమలులేని సురేంద్రబాబు సహాయ సహకారాలు తీసుకుంటామని చెప్పారు.

అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం

విశాలాంధ్ర-యాడికి: యాడికి అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం ఘనంగా యాడికి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం ఆదివారం, సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ భక్తులు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం సుప్రభాత సేవతో ప్రారంభమైన ఉత్సవాల్లో కాశీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం మహాభిషేకం అయ్యప్ప స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గణపతి హెూమం ఆదిత్య గ్రూప్ గంగవరం చంద్రయ్య శెట్టి బొంబాయి ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు షణ్ముఖ రెడ్డి ఆధ్వర్యంలో 36వ సారి గ్రామోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు.

ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి
ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ బి.వెంకట రమణ బాబు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మొక్కజొన్న రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతాంగానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ బి.వెంకట రమణ బాబు అన్నారు. బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంటను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసేద్యపు ఖర్చులు పెరుగుతున్నా, పంటకు న్యాయమైన మద్దతు ధర లభించక మొక్కజొన్న రైతులు అప్పుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో 9.89 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు జరుగుతుందని, ప్రపంచంలో నాలుగోస్థానంలో ఉన్నప్పటికీ, ఉత్పత్తి 42.3 మిలియన్ టన్నులు మాత్రమే రావడం, ఎకరాకు సగటు 20 క్వింటాళ్ల దిగుబడితో భారత్ వెనుకబడిపోయిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొక్కజొన్న ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉన్నప్పటికీ, కేంద్రం ప్రకటించిన రూ.2400 మద్దతు ధర రైతులకు అందడం లేదని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ మార్కెట్‌లో కేవలం రూ.1900- రూ.2000 మాత్రమే పొందుతున్నారని, కొన్ని చోట్ల ఇంకా తక్కువ ధరలే లభిస్తున్నాయని, దీంతో పెట్టుబడి కూడా రాక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మొక్కజొన్న పంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని, జిల్లా రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవడానికి పాలకులు చొరవ చూపాలని బి. వెంకట రమణ బాబు డిమాండ్ చేశారు

కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామానికి చెందిన కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఆదివారం స్థానిక గవి మఠం ఆవరణలో సమావేశమై ఎన్నుకున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ముస్టూరు వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యక్షులుగా ఎం.శంకర్ కార్యదర్శులు రామకృష్ణ కమిటీ సభ్యులు వెంకట రమణప్ప మునిస్వామి, వెంకటేశులు, శ్రీరాములు, సురేంద్ర కిరణ్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.రంగారెడ్డి కౌలు నియోజవర్గ కార్యదర్శులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర-రొద్దం: రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదివారం రొద్దం మండల పరిధి కలిపి శేషాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు అరుణ్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆమె ఘన స్వాగతం పలికారు, అరుణ్ రెడ్డి ఆమెను సన్మానించారు కార్యకర్తలతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైత్యభూమి అంబేద్కర్ ఆలోచన విధానాలకు నిలువెత్తు నిదర్శనం

విశాలాంధ్ర-పెనుకొండ: రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శివరాకృష్ణ ఆధ్వర్యంలో ముంబైలోని అంబేద్కర్ సమాధి చైత్య భూమిలో ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అక్కడి అంబేద్కర్ నివాస గృహ సందర్శించారు, ఈ దేశంలో సామాజిక న్యాయం సమాన హక్కుల కోసం. తన జీవిత చివరి శ్వాస వరకు పోరాడి ఏ వర్గాలైతే హక్కులకు విద్యకు సంపదకు భూమికి దూరంగా ఉన్నాయో అటువంటి వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రాజ్యాంగం ద్వారా అనేక హక్కుల అవకాశాలు కల్పించి ఈ దేశంలో కులాల అతీతంగా మద్యం అతీతంగా. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా. విద్యా ఉద్యోగ వ్యాపార రంగాలలో. అభివృద్ధి సాధించడానికి. తోడ్పడిన మహనీయుడు. 1956 డిసెంబర్ 6న పరమపదించారనీ అటువంటి మహనీయుని. యొక్క. సమాధి అయిన చైత్య భూమి సందర్శించుకుని అతను నివసించి ఎన్నో చట్టాల గ్రూపు కల్పనకు కేంద్ర బిందువు అయిన రాజ గృహాన్ని సందర్శించడం. ఎంతో ఆనందంగా సంతోషంగా గర్వంగా ఉందని శివరామకృష్ణ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో. ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చామలూరు రాజగోపాల్, చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు నాగరాజు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్, గౌరవ సలహాదారులు నరసింలు,ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఈశ్వర్, జిల్లా మీడియా మరియి సోషల్ మీడియా ఇంచార్జి హనుమంత్,సత్య జిల్లా గౌరవ అధ్యక్షుడు కదిరప్ప, పెనుకొండ నియోజకవర్గం నాయకుల సురేష్, గోవిందప్ప. తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డిసెంబరు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరి రోజు పోతుకుంట గ్రామంలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహనతో విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగిసింది అన్నారు. పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమంతో జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు ప్రోత్సాహం, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి మాదకపదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజంపై కలిగించే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వాలంటీర్లు ప్రదర్శించిన స్కిట్స్, సాంప్రదాయ నృత్యాలు , సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో చైతన్యం నింపాయి అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఉపమండల పరిషత్ అధికారి ఎలూరు వెంకటేష్ , ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాల ఆచార్యులు, పంచాయతీ కార్యదర్శులు రామగౌని మురళీ గౌడ్, భాస్కర్, గ్రామ సర్పంచ్ ఆంగజాల నాగవేణి , రాజశేఖర్ వాలంటీర్ల సేవాభావాన్ని అభినందించి, యువత సామాజిక బాధ్యతను ప్రశంసించారు.

సరి అయిన వైద్య చికిత్సలతో
సంతానం తప్పనిసరి
జన్విత హాస్పిటల్ డాక్టర్ పి.భారతి.

విశాలాంధ్ర-ధర్మవరం: సరి అయిన వైద్య చికిత్సలు సలహాలు దంపతులు పొందితే సంతానం తప్పక కలుగుతుందని జన్మిత అనంతపురం ఆస్పటల్ డాక్టర్ పి. భారతి తెలిపారు. ఆదివారం పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఉచిత సంతాన సాపల్లె శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక మండలీ అధ్యక్షులు ప్రసన్నకుమార్ ,కార్యదర్శి సోలిగాళ్ళ వెంకటేశులు, కోశాధికారి అంబటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక మండలి కమిటీ వారు మాట్లాడుతూ ఈ ఉచిత సంతాన సాపల్లె శిబిరంలో 15 మంది పాల్గొనడం జరిగిందని, వారికి సంతాన విషయంలో డాక్టర్ భారతి సలహాలు సూచనలతో పాటు వైద్య చికిత్సలు కూడా అందించడం జరిగిందన్నారు. నేడు దంపతులు సంతానం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు, దుఃఖాలకు గురవుతున్నారని తెలిపారు. అలా కాకుండా సిటీలలో అందించే ఖర్చు కన్నా అతి తక్కువ ఖర్చుతో అనంతపురంలోని జన్మిత హాస్పిటల్ లో నిర్వహించడం నిజంగా శుభదాయకమని తెలిపారు. వీర్య కణాల సమస్యలతో, పి సి ఓ డి, ఫాలోపియన్ ట్యూబ్స్ మూసుకు పోవడం, నెలసరి సరిగా రాకపోవడం, హార్మోన్ లోపం థైరాయిడ్ వంటి సమస్యలు కలిగిన మహిళలకు స్పష్టమైన ఉచిత సలహాలను ఆరోగ్య సూత్రాలను డాక్టర్ భారతి ద్వారా కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ ఉచిత సంతాన సాపల్లె శిబిరం నిర్వహణ పట్ల పట్టణంలోని దంపతులు కూడా సాంస్కృతిక మండల కి జెన్విత హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ మహేష్ తో పాటు సిబ్బంది, సాంస్కృతిక మండలి సభ్యులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు...

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రొళ్ల కొండ వద్ద వెలసిన శివాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆరుద్ర నక్షత్రాన్నీ పురస్కరించుకుని శ్రీ ఉమామహేశ్వర స్వామికి బ్రాహ్మీ ముహార్తంలో సుప్రభాత సేవ లఘున్యాసపారాయణం శ్రీరుద్రం పూజలు నిర్వహించారు అనంతరం పంచామృత అభిషేకం ద్రవ్యాలతో అభిషేకాలతో స్వామి వారికి విశేష పూజ మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మోహన్భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

తుంగభద్ర ఎగువ కాలువకు గండి
ఉంతకల్లు వద్ద కుడిగట్టు చెదిరిపోయి వాగులోకి
యుద్ధప్రాతిపదికన గండి పూడ్చివేత

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్ హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలోని ఉంతకల్లు వద్ద ఎగువ కాలువ ఆదివారం తెల్లవారుజామున తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. 113/557 కిలో మీటర్ వద్ద కాలువ కుడి గట్టు ఆకస్మాత్తుగా గండిపడింది. భారీగా నీరు వాగులోకి వెళ్లాయి. వాగులోకి నీరు వేళ్లడంతో ఉద్దేహాళ్ సమీపంలో ఉన్న ఆయకట్టులో సాగు చేసిన వరి పంట పోలంలోకి నీరు చెరడంతో రైతులు ఆందోళన చెందారు. ఆదివారం తెల్లవారుజామున గండి పడింది దాదాపు 90 కూనెలు నీరు బయటకు పోయింది. దీంతో ఉదయం 7 గటంలకు రైతులు గమనించి హెచ్ఎల్‌సీ అధికారులకు సమాచారం అందించారు. కణేకల్లు సబ్ డివిజన్ డీఈఈ దివాకర్‌రెడ్డి, సరిహద్దు డీఈఈ ప్రవిణ్‌కుమారెడ్డి ఏ ఈఈలు అల్తాప్ రంజిత్ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. నీటి మట్టన్నీ సరిహద్దులో తగ్గించి గండిపూడ్చేందుకు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గండిపాటు పూర్తిగా మూసివేశారు. మరింత ప్రమాదం తలెత్తకుండా చర్యలు చేపట్టింది గండి పూడ్చివేతకు చర్యలు తీసుకోవడం. తో రైతులు ఆనంద వ్యక్తం చేశారు నేరిహద్దులో ఎక్కువ స్థాయిలో నీర్లు రావడంతో ప్రమాదం జరిగిందని డీతురు దివాకర్ రెడ్డి తెలిపారు. 1600 క్యూస్కెలు రావల్సింది 2000 క్యూసెక్కులు ఈ రోజు వచ్చింది. శనివారం 18(1) క్యూసెక్కులు వచ్చాయని తెలిపారు. గండిపూడ్చి పరిపంట కోతకు వచ్చిన సమయంలో గండిపడి నీరు వాగులోకి వెళ్లడంతో నీరు పంట పోలంలోకి వచ్చి పంటమొత్తం తడిచిపోయేదని రైతులు ఆందోళన చెందారు. అదికారులు చర్యలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేశారు. సాగునీటి సంఘం అధ్యక్షులు రాజేష్ నటరాజ్, టిడిపి నాయకులు సల్పావరం బాబు, నవీన్, సంగప్ప ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల, నార్పల, గార్లదిన్నె, మండలా లలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్‌కుమార్ హెచ్చరించారు. శింగనమల మండలం తరిమెల గ్రామంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న హిటాచి యంత్రం, టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇళ్లకు, ప్రభుత్వ పనులకు ఇసుక రవాణా చేసుకోవాలనుకుంటే సంబంధిత అధికారులతో తప్పనిసరి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న వారు పగలు మాత్రమే ఇసుక రవాణా చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఆష్రఫ్ ఖాదరి స్వామి ఉరుసు

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం కొనకొండ్ల, గూళ్య పాలెం కొండ మీద వెలిసిన హిందూ ముస్లింల యొక్క ఆరాధ్య దైవం మీరా మహమ్మద్ ఆశ్రఫ్ షా ఖాదరి స్వామి వారి 164వ ఉరుసు ఉత్సవాలు ఆదివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు గ్రామం నుంచి కొండమీద వెలసిన స్వామికి వివిధ పూలను తీసుకెళ్లి ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకుని వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉరుసు ఉత్సవాలలో భాగంగా జియారత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకొండ్ల గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షునిగా ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షునిగా డాక్టర్ గోపీనాథ్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది అతని ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ గోపీనాథ్కు శుభాకాంక్షలు తెలిపారు అలాగే గోపీనాథ్ ఎంపికైనందున జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందున కృతజ్ఞతలు తెలిపారు, గోపీనాథ్ కు జిల్లా అధ్యక్షులు దిశా నిర్దేశం చేస్తూ దళితులను భారతీయ జనతా పార్టీ వైపు నడిపించుటకు కృషి చేయాలని పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని గోపీనాథను సన్మానించారు.

జాతీయ ఉపకార వేతనాల పరీక్ష

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ఆదివారం జాతీయ ఉపకార వేతనాల కోసం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు పెనుకొండ డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పట్టణమునందు 5 కేంద్రాలలో ఈ పరీక్షల నిర్వహించామని మొత్తం విద్యార్థులు1128 మంది అప్లై చేసుకోగా, పరీక్షకు 1094 మంది విద్యార్థులు హాజరైనారు 34 మంది పరీక్షలకు హాజరు కాలేకపోయినారని పరీక్షలు సజావుగా నిర్వహించామని మండల విద్యాశాఖ అధికారి రాఘవయ్య తెలిపారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే ఆర్డిటి కార్యాలయంలో పుట్టపర్తి దేవి నిలయం వద్ద సత్యసాయి భక్తులు శతజయంతి ఉత్సవాలు సందర్భంగా లండన్‌కు చెందిన సాయిదాం, ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాలను నిర్వహించారు. కంటి వైద్యం, దంత వైద్యం, చికిత్సలు పలువురికి నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే లండన్ కు చెందిన చంద్రశోద అనిల్ సోద, వీరు 5 లక్షల విలువ చేసే కుట్టుమిషన్లు మహిళలకు, ట్రై సైకిళ్లు విద్యార్థులకు,వీల్ చైర్లు వికలాంగులకు, అందజేశారు.పుట్టపర్తి సమీపంలోనే గుడారాల్లో నివసించే ప్రజలకు నాలుగు లక్షల విలువచేసే కుక్కర్లు, స్టవ్వులు, పిల్లలకు ఆట వస్తువులను దుస్తులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల లక్ష్మీనారాయణ, సేవాదళ్ సభ్యులు సాయిరాం రెడ్డి, ఆదినారాయణ, కేశవరెడ్డి, నాగభూషణం, పాల్గొన్నారు.

11వ తేదీన మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ..
విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 11వ తేదీన కాలేజీ సర్కిల్లో భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతరం కాలేజ్ గ్రౌండ్‌లో ప్రజా సమావేశం, అలాగే ధర్మవరం ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు అత్యంత భారీ స్థాయిలో నిర్వహించబడనున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ విచ్చేయనున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీయే నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు అని తెలిపారు. ఈ విశిష్ట కార్యక్రమాలకు ఈ సమావేశానికి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్‌అధ్యక్షత వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, బీజేపీ సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప , జడ్పిటిసి కోటి సుధ , మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ నెట్టెం రామకృష్ణ, కావేటి మల్లికార్జున, పిల్లల చౌదరి ముష్టూరు స్వామి , కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.